**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.19.09.2018.**

# కృష్ణలంక మోడల్ పోలీస్‌స్టేషన్ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో మొట్టమొదటి కృష్ణలంక నూతన మోడల్ పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణ పనులకు ది.19.9.18న ఉదయం 8.45 గంటలకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేయడం జరిగింది. సుమారు రూ.2.75 కోట్ల వ్యయంతో ప్రత్యేక అధునాతన మౌళిక సధుపాయాలు, సాంకేతిక ఏర్పాట్లు మరియు వినూత్న హంగులతో ప్రశాంతమైన మరియు స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పేలా ఈ పోలీస్‌స్టేషన్ నిర్మాణం జరుగనుంది.

కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని), విజయవాడ తూర్పు నియోజక వర్గం ఎం.ఎల్.ఏ. శ్రీ గద్దె రామ్మోహనరావు, ఏపి పోలీస్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ శ్రీ కె.నాగుల్ మీరా, విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్, ఏపి పోలీస్ హౌసింగ్ ఏసి & ఎం.డి. శ్రీ పి.వి.సునీల్‌కుమార్ ఐపిఎస్‌లు సాంప్రదాయ బద్దంగా భూమి పూజ నిర్వహించిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్, క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపిలు శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, శ్రీ షేక్ నవాబ్ జాన్, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ జి.వి.రమణమూర్తి, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, కృష్ణలంక ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.చంద్రశేఖర రావు మరియు నగరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక కార్పోరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

-- xx --